జోనల్ లెవల్ స్పోర్ట్స్ మీట్‌కు సిద్ధం

- భువనగిరిలో 13 నుంచి 16వ తేదీ వరకు పోటీలు
- హాజరుకానున్న 1,105 మంది క్రీడాకారులు

భువనగిరి : తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు, కళాశాలల 9వ జోనల్ లెవల్ స్పోర్ట్ మీట్ భువనగిరిలో జరగనుంది. సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల ఆవరణలోని మైదానాల్లో ఈనెల 13నుంచి 16వ తేదీ వరకు పోటీలు నిర్వహించనున్నారు. ఈ పోటీల్లో ఉమ్మడి నల్లగొండ జిల్లా నుంచి అనుముల, చండూరు, చివ్వెంల, ఘనపూర్, హుజూర్‌నగర్, జనగాం, మిర్యాలగూడ, మోత్కూర్, మునగాల, నకిరేకల్, రాజాపేట,తిప్పర్తి, భువనగిరి పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు పాల్గొననున్నారు. ఒక్కో పాఠశాల నుంచి 85 మంది చొప్పున మొత్తం 1,105 మంది క్రీడాకారులు పాల్గొంటారు.


గురుకుల పాఠశాల మైదానంలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న ప్రిన్సిపాల్ శ్రీరాం శ్రీనివాస్

జరిగే క్రీడా పోటీలు ఇవే..

- అండర్–17 విభాగం : వాలీబాల్, బ్యాడ్మింటన్, కబడ్డి, హ్యాండ్‌బాల్, ఖోఖో, టెన్నికాయిట్, చెస్, క్యారమ్, ఫుట్‌బాల్, అథ్లెటిక్స్‌లో 100, 200, 800, 1500, 5 వేల మీటర్ల రన్నింగ్, షాట్‌పుట్, డిస్కస్‌త్రో, లాంగ్‌జంప్, హైజంప్.
- అండర్ – 14 : కబడ్డీ, చెస్, క్యారమ్స్, టెన్నికాయిట్, ఖోఖోతో పాటు అథ్లెటిక్స్‌లో పోటీలు ఉంటాయి.

ఏర్పాట్లు పూర్తి

క్రీడా పోటీల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తయినట్లు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల సంస్థ యాదాద్రి రీజియన్ అధికారి రజినీ, ప్రిన్సిపాల్ శ్రీరాం శ్రీనివాస్ తెలిపారు. క్రీడాకారులతో పాటు సిబ్బంది మొత్తం 1400 మంది ఉండేందుకు వీలుగా వసతి కల్పించనున్నట్లు తెలిపారు. దీంతో పాటు భోజనం సౌకర్యం ఉంటుందన్నారు. క్రీడాకారులు గురువారం పాఠశాలకు చేరుకుంటారని, ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు.

హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయం

- నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

రామన్నపేట: కేసీఆర్ సారథ్యంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. బుధవారం మండలంలోని ఇస్కిళ్ల గ్రామానికి చెందిన పలువురు నార్కట్‌పల్లిలో ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజారంజక పాలనను అందించిన కేసీఆర్‌ను గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. పార్టీలో చేరిన వారిలో బందెల అశోక్, బందెల నాగరాజు, రమేష్, ఉత్తరయ్య, పోచబోయిన నరేష్, మాసంపల్లి కృష్ణమూర్తి, దడిపల్లి మహేష్, గుడిసె సతీష్ వలమల్ల నర్సింహ ఉన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బందెల యాదయ్య, ఎంపీటీసీ వేమవరపు సుధీర్ బాబు, గ్రామశాఖ అధ్యక్షుడు పైళ్ల ప్రతాప్‌రెడ్డి, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పోచబోయిన మల్లేశం, నడిగోటి కృష్ణ పాల్గొన్నారు.


రామన్నపేట : పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పుతున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

మృతుల కుటుంబాలకు పరామర్శ

రామన్నపేటకు చెందిన బచ్చు బాలరాజు, ఉత్తటూరు గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు రావు సుధాకర్‌రావు బుధవారం మృతిచెందడంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య వారి ఇళ్లకు వెళ్లి మృతదేహాలను సందర్శించి నివాళులర్పించారు. బాలరాజు కుటుంబానికి రూ 20వేలు ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట గొరిగె నర్సింహ, కోళ్ల స్వామి, సాయి, రాములు, ఎండీ ఆమేర్, సంతోష్, అల్లయ్య ఉన్నారు.

మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు చేయాలి



మాట్లాడుతున్న చెరుపల్లి సీతారాములు

మోత్కూరు : కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మహిళా రిజర్వేషన్ బిల్లును తక్షణమే అమలు చేయాలని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు డిమాండ్ చేశారు. బుధవారం మోత్కూరులో సీపీఎం ఆధ్వర్యంలో జరిగిన మోత్కూరు, గుండాల, ఆత్మకూరు(ఎం), అడ్డగూడూరు మండలాల ప్రాంతీయ రాజకీయ శిక్షణ తరగతులకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేశ వ్యాప్తంగా కుల గణన జరుగకుండా, కులాలకు సీట్లు కేటాయించకుండా మహిళా రిజర్వేషన్లు ఎప్పుడు అమలు చేస్తారో చెప్పకుండా ప్రచార ఆర్భాటం కోసం బిల్లును ఆమోదించారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కల్లూరి మల్లేషం, సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బొల్లు యాదగిరి, గుండాల సీపీఎం మండల కార్యదర్శి మద్దెపురం రాజు, ఆత్మకూరు(ఎం) మండల కార్యదర్శి వేముల భిక్షం, అడ్డగూడూరు మండల కార్యదర్శి బుర్రు అనిల్‌కుమార్, రాచకొండ రాములమ్మ, సత్యనారాయణ పాల్గొన్నారు.

రసాభాసగా పీఏసీఎస్ సర్వసభ్య సమావేశం

గుండాల : వలిగొండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సర్వసభ్య సమావేశం బుధవారం రసాభాసగా సాగింది. ఎలాంటి తీర్మానం లేకుండా డబ్బులు డ్రా చేస్తూ ఖర్చు చేస్తున్నారని ఆరోపిస్తూ పీఏసీఎస్ డైరెక్టర్లు చైర్మన్ లింగాల భిక్షం గౌడ్‌పై వాగ్వాదానికి దిగారు. పాలక వర్గం తీర్మానం లేకుండా రూ.2.90 లక్షలను విత్ డ్రా చేసి పెట్రోల్ బంక్ స్థల యజమానికి ఎలా ఇస్తారంటూ పలువురు సభ్యులు నిలదీశారు. కాగా ఎన్నికల కోడ్ ఉన్నందున సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. అంతకు ముందు గత పది నెలలుగా పెట్రోల్ బంక్ కోసం భూమిని లీజ్‌కు ఇచ్చిన రైతు మాట్లాడుతూ పది నెలలుగా తనకు రావాల్సిన కిరాయి రావడం లేదని సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. సమావేశంలో వైస్ చైర్మన్ యాదలక్ష్మి, డైరెక్టర్లు రామకృష్ణారెడ్డి, విద్యాసాగర్‌రెడ్డి, అంజయ్య, అయిలయ్య, బక్కయ్య, సువర్ణ, కొమురయ్య, శ్రీను, నాగయ్య, హన్మంతు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న చైర్మన్ లింగాల భిక్షం

పత్తి క్వింటాల్‌కు రూ.10వేలు ఇవ్వాలి

ఆలేరురూరల్ : పత్తి క్వింటాల్‌కు రూ.10వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో బుధవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం అంజేశారు. ఈ సందర్భంగా సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్దన్ మాట్లాడుతూ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడంతో రైతులు ప్రైవేటు వ్యాపారులను ఆశ్రయించి నష్టపోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి బేజాడి కుమార్, ఆర్.సీత, మాధవి, పద్మ, ప్రజాసంఘాల నాయకులు పిన్నపురెడ్డి, రాఘవరెడ్డి, సుదర్శన్, అంజయ్య, ఇక్కిరి కుమార్, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.


తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న నాయకులు

వేములకొండను మండల కేంద్రంగా ప్రకటించాలి


నిరసన తెలుపుతున్న అఖిలపక్ష నాయకులు

వలిగొండ : మండలంలోని వేములకొండ గ్రామానే నూతన మండల కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ పలువురు నాయకులు బుధవారం అర్ధ నగ్న ప్రదర్శన చేయగా మహిళలు బతుకమ్మ ఆడి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రాజకీయ స్వలాభం కోసం మత్స్యాద్రి వేములకొండ ఆరూర్ మండలంగా ప్రకటించే విధంగా కొంతమంది ప్రయత్నం చేశారన్నారు. ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు వెంటనే స్పందించి మత్స్యాద్రి వేములకొండ మండలంగా ప్రకటించాలని పలువురు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే ప్రజల కష్టాలు తీరుతాయి : బీర్ల అయిలయ్య

యాదగిరిగుట్ట : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే ప్రజల కష్టాలు తీరుతాయని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య అన్నారు. యాదగిరిగుట్టలో బుధవారం బొమ్మలరామరం మండలం నాగినేనిపల్లి, రాజపేట మండలం బొందుగుల, మోటకొండూర్ మండల కేంద్రంతో పాటు అరెగూడెం గ్రామానికి చెందిన పలువురు నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి పార్టీ కండువాను కప్పి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ.. పదేళ్లుగా తెలంగాణ ప్రజలంతా బీఆర్ఎస్ చేస్తున్న అరాచకాలతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలంతా సంతోషంగా ఉంటారన్నారు. ఆరు గ్యారెంటీ స్కీంలను ప్రజలకు వివరించాలన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


పార్టీలో చేరిన వారికి కండువా కప్పుతున్న బీర్ల అయిలయ్య

సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

మోత్కూరు : పంట పొలాలకు ఆశించిన తెగుళ్లను గుర్తించి వెంటనే సస్యరక్షణ చర్యలు చేపట్టాలని వ్యవసాయ విస్తరణ అధికారి జె.సైదులు అన్నారు. బుధవారం మండలంలోని పాలడుగు గ్రామంలోని పలువురు రైతుల వరి, పత్తి చేన్లను ఆయన పరిశీలించారు. రైతులకు పలు సూచనలు చేశారు.

బెల్టు షాపులపై దాడులు

భువనగిరి క్రైం : మండలంలోని వివిధ గ్రామాల్లో బెల్టు దుకాణాలపై బుధవారం ఎస్‌ఓటీ, భువనగిరి రూరల్ పోలీసులు దాడులు నిర్వహించారు. అనంతరం మచ్చ శ్రీకాంత్, కట్కూరి సత్యనారాయణ బెల్టు షాపుల నుంచి మద్యం స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ సంతోష్‌కుమార్ తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

అడ్డగూడూరు : మండలంలోని చిర్రగూడూరు శివారులోని బిక్కేరు వాగు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకున్న ఎస్‌ఐ నాగరాజు బుధవారం ఒక ప్రకటనలో తెలపారు. అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

ఆడపిల్లలు చదువులో రాణించాలి


అవగాహన సదస్సులో మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి ప్రదీప్

రామన్నపేట : ఆడపిల్లలు చదువులో రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని రామన్నపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ప్రదీప్, అధనపు జూనియర్ సివిల్ జడ్జి ఎస్. చందన అన్నారు. బుధవారం అంతర్జాతీయ బాలికా దినోత్సవంను పురస్కరించుకుని రామన్నపేట బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన న్యాయవిజ్ఞాన సదస్సులో పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు జి.జ్యోతి, న్యాయవాదులు నకిరేకంటి మొగులయ్య, మామిడి వెంకటరెడ్డి, బి.డేవిడ్, దంతూరి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న వాహనాల తనిఖీలు

- ఆధారాలు చూపని నగదు సీజ్

ఆలేరురూరల్ : రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో పోలీసులు వాహనాల తనిఖీలను ముమ్మరం చేశారు. ఆలేరు బైపాస్‌రోడ్డులో పోలీసులు చెక్‌పోస్టు ఏర్పాటు చేసి వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. బుధవారం నిర్వహించిన వాహనాల తనిఖీలో సూర్యాపేట జిల్లా నాగారం మండలం మాచిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన మాద సోమరాజు కారులో రూ. 4లక్షలు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. నగదుకు సంబంధించి ఎలాంటి రశీదులు లేవని నగదును సీజ్ చేసినట్లు సీఐ సురేందర్‌రెడ్డి, ఎస్‌ఐ వెంకటశ్రీను తెలిపారు. రూ.50వేలకు మించి నగదు వెంట తీసుకెళ్తే సరైన పత్రాలు చూపించాల్సి ఉంటుందని, లేదంటే ఆ నగదును సీజ్ చేస్తామన్నారు.

ఆత్మకూరు(ఎం)లో..

ఆత్మకూరు(ఎం): రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో పోలీసులు వాహనాల తనిఖీలను ముమ్మరం చేశారు. ఆత్మకూరు(ఎం) పోలీస్ స్టేషన్ పరిధిలోని కప్రాయపల్లి వద్ద పోలీసులు బుధవారం వాహనాలను తనిఖీలు చేశారు. తనిఖీల్లో ఎస్‌ఐ డి. నాగరాజు, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.


భూదాన్‌పోచంపల్లి: వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు

భూదాన్‌పోచంపల్లి : ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన నేపథ్యంలో బుధవారం పట్టణ కేంద్రంలో ఎస్‌ఐ విక్రమ్‌రెడ్డి ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలలో రూ.50వేల కంటే ఎక్కువ నగదును ఎలాంటి ఆధారాలు చూపకుండా తరలిస్తే సీజ్ చేసి వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించే వారిపై చర్యలు తీసుకొంటామన్నారు.

రంగాపూర్ చెక్ పోస్ట్ వద్ద..

బొమ్మలరామారం : మండలంలోని రంగాపూర్ చెక్‌పోస్ట్ వద్ద బుధవారం పోలీసులు వాహనాల తనిఖీలు చేట్టారు. రూ.50వేల కంటే ఎక్కువ నగదు తీసుకెళ్తే నగదు సంబంధించిన రశీదులు చూపించాలని ఎస్‌ఐ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ప్రతిఒక్కరూ ఎన్నికల నియమావళి పాటించాలన్నారు.


ఆత్మకూరు(ఎం): కప్రాయపల్లిలో వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు

నాగారంలో ..

వలిగొండ : మండలంలోని నాగారంలో బుధవారం పలువురు అధికారులు వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ నాగిరెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, కొండలరావు, ఎంపీ ఓ కేదారేశ్వర్, ఆర్‌ఐ మనోహర్, పోలీస్ సిబ్బంది నితిన్ పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

యాదగిరిగుట్ట : పేదల అభ్యున్నతే సీఎం కేసీఆర్ లక్ష్యమని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. గుండాల మండలం మాసాన్‌పల్లికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు కేమిడి శ్రీశైలం, కేమిడి మల్లయ్య, కర్రె యాకన్న, మల్లయ్య, ఎర్ర బాలమల్లయ్య, రాజోజు రామాచారి, జంగం నర్సింహ, పిల్లలమర్రి శ్రీను బుధవారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ కండువాను కప్పి ఆహ్వానించారు. అనంతరం గొంగిడి మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలనలో సంక్షేమ పథకం అందని ఇల్లు, అభివృద్ధి చెందని గ్రామమే లేదన్నారు. ప్రతి గ్రామానికి వెళ్లి.. సంక్షేమాన్ని వివరించాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. అనంతరం నియోజకవర్గ స్థాయి పార్టీ యువజన విభాగం విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. యువజన విభాగం నూతన కమిటీకి నియామక ఉత్తర్వులను అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో గుండాల మండల అధ్యక్షుడు ఖలీల్, ఎంపీపీ తాండ్రా అమరావతి శోభన్‌బాబు, గ్రామశాఖ అధ్యక్షుడు ఎలిపెద్ది వెంకట్‌రెడ్డి, యువజన విభాగం అధ్యక్షుడు రంజిత్‌రెడ్డి, యూత్ నియోజకవర్గ కన్వీనర్ గడ్డమీది రవీందర్ గౌడ్, టీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్‌రెడ్డి, నియోజకవర్గ అధ్యక్షులు ర్యాకల రమేష్, ఆయా మండలాల అధ్యక్షులు ఎండీ అజ్జు, ఆట్ల రంజిత్ రెడ్డి, ప్రతికంఠం శంతన్‌రాజు, అయిలి కృష్ణ, బీరప్ప, పల్లె సంతోష్‌గౌడ్, కృష్ణంరాజు, కృష్ణ, ముక్కెర్ల సతీష్‌యాదవ్, పూల శ్రవణ్ పలువురు నాయకులు తదితరులున్నారు.


నియామక పత్రాలు ఇస్తున్న గొంగిడి మహేందర్ రెడ్డి

పథకాలకు ఆకర్షితులయ్యే బీఆర్ఎస్‌లో చేరికలు


కండువా కప్పుతున్న గాదరి కిశోర్‌కుమార్

మోత్కూరు: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మోత్కూరు మండల బీజేపీ నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీలో చేరిన సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. పార్టీలో చేరిన వారిలో బీజేపీ మోత్కూరు పట్టణ అధ్యక్షుడు బయ్యని రాజు, నాయకులు నిలిగొండ సైదులు, ఎం.యాకేష్, పంజాల శ్రీను, కొప్పుల మధుసూదన్‌రెడ్డి, మాశెట్టి ప్రవీణ్, ఎస్.అరవింద్, దొంతోజు సోమలింగాచారి, పెండ్యాల మధు, నిలిగొండ కృష్ణ, చిలకమర్రి బాబుచారి ఉన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు పి.రమేష్, బి.కళ్యాణ్‌చక్రవర్తి, మాజీ మార్కెట్ చైర్మన్లు టి.మేఘారెడ్డి, కె.యాకూబ్‌రెడ్డి, రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ గుర్రం లక్ష్మీ నర్సింహారెడ్డి, నాయకులు మర్రి అనిల్‌కుమార్, కందుల విక్రాంత్, క్రాంతిరెడ్డి, బోడ శ్రీను, నల్ల ప్రభాకర్, చొల్లేటి నరేష్, కురిమిళ్ల నరేష్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేత

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో బీఆర్ఎస్ యువజన విభాగం ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన రాష్ట్రస్థాయి సర్కిల్ క్రికెట్ టోర్నమెంట్‌లో గెలుపొందిన విజేతలకు బుధవారం బహుమతులను అందజేశారు. మొదటి బహుమతి చౌటుప్పల్ టీమ్‌కు రూ.20వేల నగదు, షీల్డ్, ద్వితీయ బహుమతి పోచంపల్లి పద్మానగర్ ఫ్రెండ్స్ టీమ్‌కు రూ.10 వేల నగదు షీల్డ్‌లను టై అండ్ వైస్ ఎంపీపీ పాక వెంకటేష్, మున్సిపల్‌వైస్‌చైర్మన్ బాత్క లింగస్వామి, చేనేత డై అసోషియేషన్ అధ్యక్షుడు తడక రమేశ్ అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు పెద్దల చక్రపాణి, కర్నాటి రవీందర్, గుండు మధు, దేవరాయ కుమార్, నాయకులు బత్తుల శ్రీశైలం, సీత వెంకటేశం, గునిగంటి మల్లేశ్, కొమ్ము శ్యామ్, చింతకింది కిరణ్, సీత శ్రవన్, రాజేశ్, కొయ్యడ కిరణ్, తంగెళ్ల దశరథ, శెట్టి శ్రీనివాస్, వలందాస్ ప్రవీణ్ పాల్గొన్నారు.

బాలెంల రమేష్‌కు ఉత్తమ సేవా పురస్కారం

అడ్డగూడూరు : మండలం కేంద్రానికి చెందిన సుగుతి ఫౌండేషన్ చైర్మన్ బాలెంల రమేష్‌కు గోల్డెన్ ఫ్యూచర్ గ్లోబల్ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందజేసే ఉత్తమ సేవా పురస్కారం అవార్డు లభించింది. మంగళవారం హైదరాబాద్‌లో గోల్డెన్ ఫ్యూచర్ గ్లోబల్ సేవ ఫౌండేషన్ నిర్వహించిన కార్యక్రమంలో అవార్డు అందుకున్నారు. సుగుతి ఫౌండేషన్ ద్వారా నిర్వహిస్తున్న ఉచిత అంబులెన్స్ ఏర్పాటుతో పాటు ఫౌండేషన్ చేస్తున్న వివిధ సేవా కార్యక్రమాలను గుర్తించి ఉత్తమ సేవా పురస్కారం అందజేసినట్లు తెలిపారు.

లింగ వివక్షను నిర్మూలిద్దాం


పోస్టర్ ఆవిష్కరిస్తున్న అధికారులు

భువనగిరిటౌన్ : లింగ వివక్షను నిర్మూలించాలని జిల్లా సంక్షేమ అధికారిని అన్నపూర్ణ అన్నారు. బుధవారం పట్టణంలోని బాలరక్షాభవన్‌లో అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతగా వహించి లింగ వివక్ష నిర్మూలనకు కృషి చేయాలన్నారు. బాలికా పరిరక్షణ కొసంకమిటీలు ఏర్పాటు చేసి రక్షణ చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. అనంతరం లింగ వివక్షతపై అవగాహన కల్పించే పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సమితి జిల్లా చైర్మన్ బండారు జయశ్రీ, బాలల పరిరక్షణ జిల్లా అధికారి పులుగుజ్జు సైదులు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు రుద్రమాదేవి, శివరాజ్, బాల రక్షా భవన్ కోఆర్డినేటర్ చందనేశ్వరీ తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌ఐ సునీల్‌కు సన్మానం

మోటకొండూర్: తహసీల్దార్ కార్యాలయంలో ఆర్‌ఐగా విధులు నిర్వహించి పదోన్నతిపై చౌటుప్పల్ నాయబ్ తహసీల్దార్ వెళ్తున్న సునీల్‌ను బుధవారం పలువురు సన్మానించారు. కాగా ఆర్‌ఐగా యాదగిరిగుట్టలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహించిన నరేష్ బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శాంతిలాల్, డీటీ సురేష్, ప్రదీప్, శివ, సైదులు, శ్రీకాంత్, జగన్, సంతోష, రమేష్, రాజు, గణేష్ తదితరులు ఉన్నారు.

జాతీయ ఉపకార వేతనాలకు విద్యార్థుల ఎంపిక

మోత్కూరు : మోత్కూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు జాతీయ ఉపకార వేతనాలకు ఎంపికై నట్లు కళాశాల ప్రిన్సిపాల్ జి.ప్రభాజస్టిస్ తెలిపారు. బుధవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ కళాశాలలో గత విద్యా సంవత్సరంలో బైపీసీ ద్వితీయ సంవత్సరం పూర్తి చేసిన పురుగుల మౌనిక 958, ఎల్లబోయిన మేఘన 955, జిట్ట వెన్నెల 954 మార్కులు సాధించి జాతీయ ఉపకార వేతనానికి అర్హత సాధించినట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు డిగ్రీ ప్రథమ సంవత్సరంలో రూ.30 వేలు, ద్వితీయ సంవత్సరంలో రూ.40 వేలు, తృతీయ సంవత్సరంలో రూ.50 వేలు, పీజీ ప్రథమ సంవత్సరంలో రూ.60 వేలు, ద్వితీయ సంవత్సరంలో రూ.70 వేల చొప్పున ఉపకార వేతనాలను కేంద్ర ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు.

యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా సత్యనారాయణ


నియామక పత్రాన్ని అందజేస్తున్న నరేశ్

తుర్కపల్లి: యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన పసుల సత్యనారాయణ యాదవ్‌ను నియమిస్తూ బుధవారం యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బర్రె నరేశ్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎలగల రాజయ్య, గుంటి మల్లేశ్, నవీన్, రాజు, ఆకుల వెకంటేశ్, సిద్దులు, మల్లేశ్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ యూత్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా కర్ణాకర్

తుర్కపల్లి: బీఆర్ఎస్ యూత్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా తుర్కపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఇరగదిడ్ల కర్ణాకర్‌ను నియమిస్తూ డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి బుధవారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు గడ్డమీది రవీందర్‌గౌడ్, ఆలేరు సోషల్‌మీడియా కన్వీనర్ నల్ల శ్రీకాంత్, ఐలేశ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేయాలి


సమావేశంలో పాల్గొన్న నాయకులు

బొమ్మలరామారం : కాంగ్రెస్ గెలుపునకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ఎనగండ్ల సుధాకర్ అన్నారు. బుధవారం యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రామిడి శ్రావణ్ ప్రసాద్ రెడ్డి అధ్యక్షతన జరిగిన యూత్ కాంగ్రెస్ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖల అధ్యక్ష, కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

నూతన కమిటీ ఎన్నిక


కమిటీ సభ్యులతో బీర్ల అయిలయ్య

తుర్కపల్లి: మండలంలోని దత్తాయపల్లి కాంగ్రెస్ నూతన కమిటీని బుధవారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య సమక్షంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దేవరుప్పుల మల్లేశం, గౌరవ అధ్యక్షులుగా దేవరుప్పుల బాలయ్య, గాదె యాదగిరి, రాజయ్య, గౌరవ సభ్యులుగా ధ్యానబోయిన మల్లేష్, పల్లపు వెంకటయ్య, యూత్ అధ్యక్షుడుగా ధ్యానబోయిన నవీన్, ఉపాధ్యాక్షులు కోడారి పరమేశ్, ప్రధాన కార్యదర్శిగా జిట్టా బాలక్రిష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కొండల్‌రెడ్డి, కార్యదర్శిగా కొండం వెంకటేశ్‌గౌడ్, సహాయ కార్యదర్శిగా భువనగిరి మనోజ్, కన్వీనర్‌గా బిక్షపతిచారి, సలహాదారుడిగా కోట కరుణాకర్, సోషల్ మీడియా కన్వీనర్‌గా ప్రవీణ్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొమ్మిరిశెట్టి నర్సింహులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శంకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

భువనగిరి రూరల్ : మండలంలోని వీరవెల్లి గ్రామానికి చెందిన పలువురు మహిళలు బుధవారం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణా రెడ్డి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.అదేవిధంగా ముస్త్యాల పల్లి, తుక్కాపురం గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో నాయకులు జడల అమరేందర్ గౌడ్, బలుగూరి మధుసూదన్ రెడ్డి, ఎడ్ల రాజేందర్ రెడ్డి, జనగాం పాండు, కంచి మల్లయ్య, పుట్ట వీరేశంయాదవ్, నీల ఓంప్రకాష్, అతికం లక్ష్మీనారాయణ, కస్తూరి పాండు, చిందం మల్లికార్జున్ , మంజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం


వైద్య పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని పద్మశాలీ యువజన సంఘం ఆధ్వర్యంలో బుధవారం యశోదా ఆస్పత్రి సౌజన్యంతో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 531 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశం, పట్టణ అధ్యక్షుడు భారత లవకుమార్, కౌన్సిలర్ భోగ భానుమతివిష్ణు, యువజన సంఘం అధ్యక్షుడు గంజి యుగేంధర్, ఉపాధ్యక్షుడు రుద్ర చంద్రప్రకాశ్, ప్రధానకార్యదర్శి ఆడెపు అరవింద్, ధర్మేందర్, సూరెపల్లి జగదీశ్, మూశం శ్రీనివాస్, మదినాల మహేశ్, బింగి భాస్కర్, చిల్వేరు ఉదయ్, శివశంకర్, సాయితేజ, సూరెపల్లి రమేశ్, భోగ స్వామి, వనం వెంకటేశం, రాము తదితరులు పాల్గొన్నారు.

రైతులకు రూ.199కే ప్రమాద బీమా

ఆత్మకూరు(ఎం): రైతులకు రూ.199లకే ఏడాది కాల పరిమితికి గాను రూ.3లక్షల ప్రమాద బీమా కల్పిస్తున్నట్లు మన గ్రోమోర్ ఆత్మకూరు(ఎం) మండల మేనేజర్ జోగు నరేష్ ఒక ప్రకటనలో బుధవారం తెలిపారు. 18 నుంచి 65 సంవత్సరాల వయస్సు లోపు వారు బీమాకు అర్హులని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలతోపాటు పాము కాటు, పిడుగుపాటు, విద్యుదాఘాతానికి గురైన వారికి కూడా రూ.3లక్షల బీమా వర్తిస్తుందని తెలిపారు. రైతులు పూర్తి వివరాల కోసం సెల్ నంబర్: 8978781313, 9177351613లను సంప్రదించాలని కోరారు.

పాదయాత్రను జయప్రదం చేయాలి

భువనగిరిటౌన్ : మందకృష్ణ మాదిగ చేపట్టిన మాదిగల విశ్వరూప మహా పాదయాత్రకు సంఘీభావంగా జిల్లాలో నిర్వహించనున్న పాదయాత్రను జయప్రదం చేయాలని జిల్లా దళిత ఐక్యవేదిక చైర్మన్ భట్టు రామచంద్రయ్య కోరారు. గురువారం భువనగిరిలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీల వర్గీకరణ బిల్లును వచ్చే పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లోనే ప్రవేశ పెట్టి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. నవంబర్ 7న జరిగే మాదిగ విశ్వరూపం మహాసభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నల్ల చంద్రస్వామి, దేవేందర్, రాజు, జహంగీర్ పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

వలిగొండ : మండలకేంద్రానికి చెందిన అడ్డగూళ్ల రాములు ఇటీవల అనారోగ్యంతో అతని కోడలు నాగలక్ష్మి రోడ్డుప్రమాదం లో మృతిచెందారు. కాంగ్రెస్ నాయకుడు పచ్చిమట్ల శివరాజ్ గౌడ్ బుధవారం మృతుల కుటుంబాలను పరామర్శించారు. అనారోగ్యంతో బాధపడుతున్న మండల కేంద్రానికి చెందిన ఎండీ షానూర్ను పరామర్శించి రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పలుసం సతీష్, బంతిని సైదులు, ఎండీ సయ్యద్ బాబా, బంతిని నగేష్, ఎడవెల్లి నర్సింహ, బైరు సైదులు పాల్గొన్నారు.